క్లుప్తంగా

వైభవంగా జులేమాన్ సాహెబ్ గంధోత్సవం



ఊట్కూరు: మండలంలోని పగిడిమారిలో సోమవారం తెల్లవారుజామున జులేమాన్‌సాహెబ్ గంధోత్సవాన్ని భక్తులు వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు.. దర్గాలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం గ్రామ పురవీధుల్లో గంధోత్సవ శోభయాత్ర నిర్వహించారు. అనంతరం భక్తులు ప్రత్యేక వంటకాలతో మొక్కులు చెల్లించుకున్నారు. రాత్రి రెట్టపట్ల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు బసవరాజుగౌడ్, సుధాకర్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, నాయకులు గోపాల్‌రెడ్డి, నిర్వాహకులు కత్తాల్‌సాహెబ్, అబ్దుల్‌ఘని, ఆయూబ్, కాశీంసాప్ పాల్గొన్నారు.

ఆసరా పింఛన్ల పంపిణీ



ఊట్కూరు: మండలంలోని పెద్దజట్రంలో కలెక్టర్ ఆదేశాలతో గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం ఆసరా పింఛన్‌లను పంపిణీ చేశారు. గతంలో ఆసరా పింఛన్‌లను పోస్టాఫీస్ వద్ద అధికారులు పంపిణీ చేశారు. ఎక్కడ సరైన వసతులు లేకపోవడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడేవారని పలువురు గ్రామస్తులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో గ్రామ పంచాయతీ వద్ద పింఛన్‌లను పంపిణీ చేశారు.

బీఆర్‌ఎస్ నాయకుడి మృతికి సంతాపం

నర్వ: బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ మండ్ల చిన్నయ్య సోమవారం ఆకస్మికంగా మృతిచెందారు. తెల్లవారుజామున 3 గంటలకు గుండెపోటు రావడంతో మహబూబ్‌నగర్‌కు తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనే మృతిచెందాడు. ఈయన మృతి పట్ల మండలంలోని బీఆర్‌ఎస్ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మధ్యాహ్నం నిర్వహించిన అంత్యక్రియలకు మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, బీజేపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే భరత్‌సింహారెడ్డి, బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ లక్ష్మన్న, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్‌గౌడ్, బల్‌రాంగౌడ్, ఎంపీటీసీ సభ్యులు, మాజీ సర్పంచ్‌లు పూలమాల వేసి నివాళులర్పించారు.

మోదీతోనే దేశరక్షణ



నారాయణపేట రూరల్: దేశ రక్షణ నరేంద్రమోదీతోనే సాధ్యపడుతుందని బీజేపీ అభ్యర్థి డీకే అరుణ కుమార్తె డీకే స్నిగ్ధారెడ్డి అన్నారు. మండలంలోని బైరంకొండ, జలాల్‌పూర్ గ్రామాల్లో సోమవారం పర్యటించి కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌కు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలకు కమలం పార్టీలోకి చేర్చుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలు అందించడానికి కాకుండా ప్రజలను మోసం చేయడమే రేవంత్ ప్రభుత్వం ఇచ్చిన అసలు గ్యారంటీ అని ఎద్దేవ చేశారు. కమలం గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. డీకే అరుణను ఎంపీగా గెలిపిస్తే కేంద్రం నుంచి నిధులు తెచ్చి ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రతంగపాండురెడ్డి, జిల్లా అధ్యక్షుడు పగడాకుల శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు సత్యాయాదవ్, మండల అధ్యక్షుడు సాయిబన్న, నారాయణరెడ్డి, శివన్న, అశోక్, లక్ష్మప్ప, బస్సప్ప, బాలరాజు, శంకర్, చంద్రప్ప, కరణాకర్, జైపాల్‌రెడ్డి, మల్లేష్, నరేష్ కల్యాణ్, శివ, శ్రీహరి, లింగప్ప పాల్గొన్నారు.

కోస్గి: బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే. అరుణను గెలిపించాలంటూ మండల అధ్యక్షుడు సీబీ వెంకటేష్ ఆధ్వర్యంలో కోస్గి పట్టణంలో, ముశ్రీఫాలో సోమవారం పార్టీ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. ముశ్రీఫాలో ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతూ.. ఈ పథకానికి కేంద్రం నుంచి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని వివరించారు. ఈ ప్రాంతాభివృద్ధికి బీజేపీకే ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీకాంత్, శివారెడ్డి, నారాయణగౌడ్, సురేష పాల్గొన్నారు.

దాడులు చేయడం సరికాదు

పాలమూరు: ఏబీవీపీ నాయకులు సమాజానికి ఏదైనా చెప్పాలనుకుంటే సభల ద్వారా చెప్పుకోవాలని.. ఇతరులు ఏర్పాటు చేసుకున్న సభలలో భౌతిక దాడులకు దిగడం సరికాదని పాలమూరు అధ్యయన వేదికఅధ్యక్షుడు ప్రొఫెసర్ హరగోపాల్, ఉమ్మడి జిల్లా కన్వీనర్ ంఘు వాచారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

బస్‌షెల్టర్ లేక ఇబ్బందులు

- బస్సుల కోసం రోడ్లపైనే ప్రయాణికుల పడిగాపులు
- ఎండలో ఇబ్బందులు పడుతున్న వైనం
- పట్టించుకుని అధికారులు, ప్రజాప్రతినిధులు



బస్సుకోసం ఎదురు చూస్తున్న ప్రయాణికులు

కృష్ణా: ఆర్టీసీ ప్రయాణికులకు నిలువ నీడ కరువవుతోంది. ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ రోడ్లపైనే వారు బస్సుల కోసం పడిగాపులు కాయాల్సి వస్తోంది. చాలా బస్టాప్‌లలో షెల్టర్లే లేవు. ఉన్న చోట నిర్వహణ అధ్వానంగా మారి శిథిలావస్థకు చేరుకున్నాయి. ప్రయాణికులు రోడ్ల వద్దబస్సుల కోసం పడిగాపులు కాయాల్సి వస్తుందని ప్రయాణికులు వాపోతున్నారు. దంచికొడుతున్న ఎండలతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. కనీస అవసరాలు తీర్చుకునేందుకు కూడా ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు.

మండలంలో మొత్తం 13 పంచాయతీలు..

మండలంలో మొత్తం 13గ్రామ పంచాయతీలు, 16 గ్రామాలు ఉన్నాయి. మండలంలోని ప్రజలు, అధికారులు, కర్ణాటకకు చెందిన ప్రయాణికులు ప్రతి నిత్యం వందలాది మంది ఇక్కడి నుంచి రాష్ట్ర రాజదాని హైద్రబాద్, మహబుబ్‌నగర్, రాయచూర్, గుల్బర్గ, యాద్గీర్, మక్తల్ తదితర పట్టణాలకు వెళ్తుంటారు. అదేవిధంగా ప్రతి రోజు ఇక్కడ ఉన్నటువంటి వ్యాపార సముదాయంకు సంబంధించిన వ్యాపారులు, కార్మికులు ఈ టైరోడ్డు నుంచి అనునిత్యం ప్రయాణిస్తుంటారు.

ప్రయాణికుల అవస్థలు..

మండల కేంద్రానికి వచ్చే ప్రయాణికులు కనీస అవసరాలు తీర్చుకునేందుకు ఇబ్బంది పడుతున్నారు. మూత్రశాలలు, మరుగుదొడ్లు లేకపోవడంతో మహిళలు ఇక్కట్లకు గురవుతున్నారు. దీంతో మండల కేంద్రానికి రావాలంటే ప్రయాణికులు జంకుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్‌షెల్టర్ నిర్మాణంతోపాటు ఇతర సౌకర్యాలు కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

బస్టాండ్ లేక ఇబ్బందులు



వివిధ పనుల నిమిత్తం ప్రజలు మండల కేంద్రానికి వస్తుంటారు. కాని ఇక్కడ బస్టాండ్, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి బస్టాండ్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి.

-భాగ్యలక్ష్మి, చేగుంట గ్రామం

బస్‌షెల్టర్ ఏర్పాటు చేయాలి



జాతీయ రహదారిని నిర్మించిన కాంట్రాక్టర్ ఇక్కడి ప్ర యాణికుల అవసరం నిమి త్తం బస్‌షెల్టర్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. మిగితా చోట్ల ఏర్పాటు చేశారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు విన్నవించాం. అయినా పట్టించుకోవడం లేదు.

- వెంకటేష్, ఎంపీటీసీ సభ్యుడు గుడెబల్లూర్

సమస్యను పరిష్కరిస్తాం

టైరోడ్డులో బస్‌షెల్టర్ ఏర్పాటుకు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం. ఇది నేషనల్ హైవే కాబట్టి అందుకు సంబంధించిన అధికారులకు కూడా ఈ విషయాన్ని తెలియజేసి వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తాం.

- లక్ష్మీసుధా, డీపో మేనేజర్ నారాయణపేట

బాలల హక్కులు, చట్టాలపై అవగాహన



పల్లెర్లలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న అధికారులు

మద్దూరు: బాలల హక్కులు, వారికి ప్రభుత్వాలు కల్పిస్తున్న చట్టాలపై ఉపాధి కూలీలకు చైల్డ్ హెల్ప్ లైన్ ప్రోటక్షన్ అధికారి కర్మిషా సోమవారం పల్లెర్ల గ్రామంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అనాథలైన బాలలకు, పిల్లలను పోషించలేని పరిస్థితిలో ఉన్న వారు పిల్లలను మాకు అప్పగిస్తే వారికి అన్ని రకాలుగా అర్హత ఉన్న పిల్లలు లేని తల్లిదండ్రులకు చట్ట ప్రకారం దత్తత ఇస్తామని తెలిపారు. అలాగే బిడ్డలులేని వారికి దత్తత తీసుకోవడం సహాయం చేస్తామన్నారు. అలాగే బాల్యవివాహాలు చేసుకోవడంతో వచ్చే అనార్థలను వివరించారు. బాలలహక్కులు, వారికి కల్పిస్తున్న చట్టాల గురించి వివరించారు. విద్యకు దూరమైన బాలలకు మంచి విద్యను అందించడానికి సహాయ పడుతామని తెలిపారు. బాలలకు ఏ అవసరం వచ్చిన 1098 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో సంస్థ కో-ఆర్డినేటర్ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి



ఊట్కూరు: మక్తల్ నియోజకవర్గంలోని ఉజ్జెల్లి, బైరాంపల్లి, నేరడుగం గ్రామ శివారులోని ఈత వనాన్ని ఆదివారం నిప్పుపెట్టిన దుండగులను కఠినంగా శిక్షించాలని కల్లుగీతా కార్మికుల సంఘం జిల్లా కన్వీనర్ మహేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఈత వనానికి నిప్పు పెట్టడంతో సుమారు రెండువేల చెట్లు కాలిబూడిద అయిందని ఆరోపించారు. నిప్పు పెట్టిన దుండగులను ఎక్సైజ్ పోలీసులు గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం గౌడ కులస్తులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు నారాయణగౌడ్, రవిగౌడ్, నరహరిగౌడ్, సురేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఓటమిని విశ్లేషించు.. గెలుపు మార్గం అన్వేషించు



- నేడు పదో తరగతి ఫలితాల నేపథ్యంలో నిపుణుల సూచన

పాలమూరు: పరీక్ష తప్పామనో మార్కులు తక్కువగా వచ్చాయనో కొందరు విద్యార్థులు ప్రాణాలు తీసుకుంటున్న ఘటనలు ఏటా చోటుచేసుకుంటున్నాయి. చిన్న సమస్యలను పెద్దవిగా ఊహించుకుని, పరిష్కారమే లేదన్నట్లుగా ఆత్మహత్యలకు పాల్పడుతుండడం భవిష్యత్ తరాల విషయంలో ఆందోళన కలిగిస్తోంది. మంగళవారం పదో తరగతి ఫలితాల నేపథ్యంలో నిపుణుల సూచనలు ఇలా..

చదువులో రాణించడం లేదనే బాధలో ఉన్నవారికి మనోధైర్యం కల్పించడం, సమస్యకు పరిష్కార మార్గం చూపి ప్రోత్సహించడమే సరైన విధానమని మానసిక నిపుణులు సూచిస్తున్నారు. ఓటమితో కుంగిపోకుండా అందుకు కారణాలను విశ్లేషించుకోవాలని.. ధైర్యంగా మంచి భవిష్యత్ కోసం మార్గాలను అన్వేషించాలని చెబుతున్నారు.

అదేవిధంగా ఫలితాలప్పుడు పిల్లల మానసిక ప్రవర్తనను గమనించాలని సూచిస్తున్నారు. సబ్జెక్టుల్లో తప్పినా మానసిక స్థైర్యం చెప్పాలని... ఇతర పిల్లలతో పోల్చి కుంగిపోయేలా చేయొద్దంటున్నారు. ప్రయత్నం చేశావు ఫలితం రాలేదని.. ఈసారి గట్టిగా ప్రయత్నించాలని ప్రోత్సాహించాలని, తమ బాధ స్వేచ్ఛగా చెప్పుకొనే వాతావరణాన్ని కల్పించాలని సూచిస్తున్నారు. తదుపరి పరీక్ష సన్నద్ధతలో సాయం చేయడం, ఉపాధ్యాయులు, విజేత విద్యార్థుల సహకారం తీసుకొని, యోగా, ప్రాణయామ సాధన విశ్రాంతితో ఒత్తిళ్ల నుంచి బయటపడేలా చేయాలంటున్నారు. ' గెలుపోటములు పగలూ రేయిలాంటివి. ఒక్క సబ్జెక్టు తప్పినంత మాత్రాన అమ్మానాన్నలు, ఇరుగుపొరుగు ఏమనుకుంటున్నారోనని విద్యార్థులు దిగులు చెందొద్దు' అని మానసిక నిపుణులు చెబుతున్నారు. గణాంకాలు ఎలా ఉన్నా ఆత్మహత్యలపై ప్రజలలో అవగాహన లేమి మాత్రం తీవ్రంగా ఉందని విశ్లేషిస్తున్నారు. విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెబుతున్నారు.

ఇలాంటి లక్షణాలు ఉన్నాయా.. జాగ్రత్తపడండి

- ఆత్మహత్య అనేది సమాజంలో ఎన్నో ఆపోహలు, భయాలతో కూడిన అంశంగా భావించబడుతోంది.
- ఒక వేళ ఒక వ్యక్తి ఆయా లక్షణాలతో బాధపడుతున్నా విషయాన్ని గుర్తించడం లేదు.
- సాధారణంగా ఒత్తిడిలో ఉన్నా.. ఆత్మహత్య చేసుకోవాలని ఆలోచించేవారికి ఏ విషయంపైనైనా ప్రతికూల ఆలోచనలు ఎక్కువగా వస్తాయి.
- లేచినప్పటి నుంచి ఉత్సాహం ఉండదు.
- ఏరోజుకారోజు చేసే పనులపై దృష్టి పెట్టలేరు.
- ఒంటరిగా ఉండాలని ఎక్కువగా అనిపిస్తుంది.
- నిద్ర, ఆహారం పూర్తిగా తగ్గిస్తారు.
- చాలా వరకూ నిరాశలో ఉంటారు.
- ఏదైనా పనిచేస్తే త్వరగా అలసిపోతారు.
- దేనిమీదా ఆసక్తి ఉండదు.
- చిరాకు లేదా కోపం ఎక్కువగా ఉంటుంది.
- చావు, చనిపోవడం, ఆత్మహత్య గురించి తరచుగా మాట్లాడుతారు.
- ఈ నేపథ్యంలో మార్పు జరగాలని, ఆత్మహత్య అనేది ఒక మానసిక సమస్య అని ప్రజలందరూ గుర్తించాలని... ఇలాంటి లక్షణాలు విద్యార్థుల్లో కనిపిస్తే తల్లిదండ్రులు జాగ్రత్త పడాలని.. వారిలో మనో ధైర్యం పెంచగలిగే ప్రయత్నం చేస్తే ఆత్మహత్య లు అరికట్టడం సులభమని నిపుణులు అంటున్నారు.

తక్కువ చేసి మాట్లాడొద్దు

నేడు పదో తరగతి ఫలితాలు విడుదల కానున్న నేపథ్యంలో కొంత మంది విద్యార్థులు మార్కులు మార్కులు ఎక్కువగా రాలేదని, ర్యాంకులు రాలేదని మానసిక బలహీనత వల్ల ఆత్మహత్యలు చేసుకునే ప్రమాదం ఉంది. ఇలాంటి సమస్యల నుంచి బయటపడటానికి 14416 అనే టోల్ నంబర్‌కు ఫోన్ చేస్తే భవిష్యత్‌కు కావాల్సిన సూచనలు, సలహాలు అందిస్తారు. మానసిక సమస్యలతో బాధపడే విద్యార్థులు టోల్ ఫ్రీ నంబర్‌కు సంప్రదించాలి. తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సాహించాలి తప్పా.. మార్కులు తక్కువగా వచ్చాయని తక్కువ చేసి మాట్లాడటం సరికాదు.

–డాక్టర్ కృష్ణ, డీఎంహెచ్‌ఓ

ఒత్తిడికి సంబంధించి స్ట్రెస్ అట్రిబ్యూషన్ థియరీ అనేది ఉందని నిపుణులు చెబుతున్నారు. దీన్ని 3 రకాలుగా బేరీజు వేస్తుంటారు. దాని ఆధారంగా కారణాలు గుర్తించి సాధారణ జీవితం గడిపేలా చేయవచ్చు. తొలుత ఒత్తిడికి కారణం ఎవరన్న విషయాన్ని గుర్తించాలి. తనకు తానుగా ఒత్తిడికి గురవుతున్నాడా..లేదా బయటి పరిస్థితుల కారణమవుతున్నాయా అన్నది గుర్తించాలి. రెండోది ఒత్తిడి ప్రభావం ఎంత మేరకు అనేది తెలుసుకోవాలి.ఏదైనా ఒక అంశంలో నిరాశకులోనైతే అది అక్కడికే పరిమితమన్న విషయం గుర్తుంచుకోవాలి. జీవితంలోని అంశాలకు దాన్ని అన్వయించుకోవడం మంచిదికాదు. మూడోది ఒత్తిడి స్థిరమైనదా..లేదా అస్థిరమైనదా? అన్నది ముఖ్యం. అపజయం ఎదురైతే అదికేవలం అక్కడికే పరిమితం అన్నది తెలుసుకోవాలి. అదే శాశ్వతమనుకుని నిరాశ చెందరాదు.ప్రతి సమస్యకు పరిష్కారం ఉందని గుర్తుంచుకోవాలి.

టెలీ మానస్‌తో అండ:

మానసిక సమస్యలతో బాధపడే విద్యార్థులకు కౌన్సెలింగ్, సలహాలిచ్చేందుకు ఇంటర్మీడియట్ బోర్డు ప్రత్యేకంగా టెలీ మానస్ ఏర్పాటు చేసింది. హెల్ప్ లైన్ నంబర్ 14416,1800-891-4416 టోల్ ఫ్రీని 24గంటల్లో ఎప్పుడైనా సంప్రదించి కౌన్సిలర్లు, మానసిక నిపుణులతో మాట్లాడొచ్చు.

ఉపాధి కూలి వెంటనే చెల్లించాలి



ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మద్దూరు: ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న కూలీల డబ్బులు వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సోమవారం ఎంపీడీఓ జయరాములుకు వినతి పత్రం అందజేశారు. మండలంలోని 18గ్రామాల్లో ఉపాధి పనులను పరిశీలించి, కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు చాలా గ్రామాల్లో 8నుంచి 10వారాలు గడుస్తున్న కూలీలకు డబ్బుల చెల్లింపులు జరగలేదని, ఎండ తీవ్రత దృష్ట్యా పని ప్రదేశంలో నీడ ఏర్పాటుచేయడం లేదని, కొలత పేరుతో కూలీలకు తక్కువ కూలీ అందిస్తున్నారని కూలీల పని దినాలు 200లకు పెంచాలని, తదితర డిమాండ్ల కూడిన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అశోక్, హన్మంతు, విజయ్, బాబు, కేశవులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



మాట్లాడుతున్న నాబార్డు డీడీఎం అఖిల్

కోస్గి: మండలంలోని చెన్నారంలో బంగినపల్లి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో వరి ధ్యానం కొనుగోలు కేంద్రానికి నాబార్డు డీడీఎం అఖిల్, సీఎస్‌ఏ ఆర్గనైజర్ రాంబాబు, కేవీకే మదనపురం సైన్‌స్టిట్ దాదాసహేబ్ గోకరేలు సోమవారం ప్రారంభించారు. ఈ వరిధ్యానం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నాబార్డు ద్వారా వచ్చినటువంటి షేర్ బాండ్లను హార్టీ కల్చర్ డీడీఎం స్వప్న రైతులకు అందజేశారు. కార్యక్రమంలో ఏఈఓ తిరుపతయ్య, ఎంపీటీసీ సబిత తదతరులు పాల్గొన్నారు.

ఆర్‌ఎస్‌ఎస్ మతాలకు వ్యతిరేకం కాదు



మాట్లాడుతున్న పాలమూరు విభాగ్ ప్రాముఖ్ దేవేందర్‌రాజ్

మరికల్: సంఘం ఏది చేసిన దేశ సేవ కోసమే తప్ప మతాలకు వ్యతిరేకం కాదని పాలమూరు విభాగ్ ప్రాముఖ్ దేవేందర్‌రాజ్ అన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో మండలంలోని శ్రీవాణి పాఠశాల ఆవరణలో నిర్వహించిన ప్రారంభిక్ వర్గ, ఖండ కార్యక్రమంలో భాగంగా మూడురోజులపాటు విద్యార్థులకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రపంచ దేశాలకు విశ్వగురు చేయడం కోసమే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపించినట్లు తెలిపారు. ప్రస్తుతం దేశంలో 2కోట్ల మంది సేవకులు ఉన్నారన్నారు. ఈ సంఖ్య మరింత పెరిగితేనే ప్రపంచ దేశాలకు విశ్వగురు అవుతుందన్నారు. దేశసేవ చేయడం కోసం యువత ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో ధర్మ జగరం ప్రాముఖ్ వెంకటేశ్వర్ల శర్మ, ఖండ ప్రచారక్ వెంకటేష్, శ్రీధర్, లక్ష్మకాంత్, రవి, సచిన్‌కొండయ్య పాల్గొన్నారు.

అంబేడ్కర్ జాతరను విజయవంతం చేయాలి



వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

నారాయణపేట రూరల్ : జిల్లా కేంద్రంలో మే 1న నిర్వహిస్తున్న అంబేడ్కర్ జాతరను విజయవంతం చేద్దామని ఆ సంఘం అధ్యక్షులు, కౌన్సిలర్ మహేష్ కోరారు. పట్టణంలోని అంబులెన్స్‌భవన్‌లో సోమవారం జాతర పోస్టర్‌లను విడుదల చేసి మాట్లాడారు. బుధవారం సాయంత్రం పళ్ల హరిజన్ వాడ నుంచి పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి మెట్రోగార్డెన్‌లో సభ ఉంటుందని తెలిపారు.ఉస్మానియా ప్రొఫెసర్ కాశీం, ప్రజాకళాకారులు సుక్క రామ్‌నర్సయ్య పాల్గొంటారని చెప్పారు. జిల్లాలోని దళిత, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. అంబేద్కర్ ఆశయ సాధనకు తీసుకోవాల్సిన నిర్ణయాలు చర్చిస్తారన్నారు. సమావేశంలో ఈశ్వరమ్మ, చంటి, చిన్నయ్య, రమేష్, వెంకటేష్; గజలప్ప, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఇంటింటి ప్రచారం



ఊట్కూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

నారాయణపేట రూరల్ : పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటువేసి కాంగ్రెస్ అభ్యర్థి వంశీచందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి విజ్ఞప్తి చేశారు. మండలంలోని శ్యాసన్‌పల్లి, శేర్నపల్లి, కొత్తపల్లితండా గ్రామాల్లో పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. మండల అధ్యక్షుడు సదాశివరెడ్డి, యువజన అధ్యక్షుడు కోట్ల రవిందర్‌రెడ్డి, రామునాయక్, రాజునాయక్, జాంపానాయక్, రాములు, వెంకటయ్య, నందు, నర్సింహా, చెన్నప్ప పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

ఊట్కూరు: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం మండలంలోని చిన్నపొర్లలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితోపాటు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే 69జీఓను అమలు పర్చడంతో ప్రతి ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రజల పక్షాన ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. బాలకృష్ణారెడ్డి, మణెమ్మ, రవికుమార్‌యాదవ్, సూర్యప్రకాష్‌రెడ్డి, హుస్సేన్, మణెమ్మ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

మరికల్: మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని సోమవారం గజ్జలమ్మ దేవతకు పూజలు చేసి ప్రచారాన్ని ప్రారంభించారు. నాయకులు సూర్యమోహన్, వీరన్న, హరీష్, రామకృష్ణ, చెన్నయ్య, ఆంజనేయులు, మొగులప్ప, రఘు, కృష్ణయ్య, బాల్‌రెడ్డి, మల్లేష్, సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

కృష్ణా: మండల కేంద్రంలోని సోమవారం బీజేపీ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. దేశాభివృద్ధికి కృషిచేస్తున్న ప్రధాని మోదీకి ఓటువేసి గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాసులు, నర్సప్ప, నారాయణ బట్, కిష్టప్ప, శక్తిసింగ్, మంజునాథ్, రమేష్, మహేష్, సచిన్ బట్ తదితరులు పాల్గొన్నారు.

దామరగిద్ద: రాబోయే ఎంపీ ఎన్నికల్లో పాలమూరు ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. నర్సింహులుగౌడ్, రాఘు, నర్సప్ప, సతీష్‌కుమార్, కుర్మప్ప, వెంకట్రాములు, శ్రీనివాస్,సాంతప్పపాల్గొన్నారు.



శేర్నపల్లిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి